




# కొంటె ప్రశ్నలడిగేవారిపై పన్నీరు 'ఫన్'నీరు

అవధాని మేడసానిగారి పంచసహస్రావధానంలో అప్రస్తుత ప్రసంగం లేదని విన్నాము.. మీకు భయపడేనా?

*అది అప్రస్తుతం..!*

మీకు రెండే ఛాయిస్‌లు..మీరు పోకిరీనా దేశముదురా?

*కిరికిరి పెట్టుకునేప్పుడు పోకిరి, దేశాలు తిరిగేప్పుడు దేశముదురు..!*

పవర్ కట్ పెరిగితే కాంగ్రెస్ పవర్ 'కట్' అవుతుందంటారా?

*ప్రజలు కూడా 'పవర్' కట్‌ను ఉచితంగానే చేస్తారు..*

బిగ్ 'బి' లాగానే మిమ్మల్నీ స్మాల్ 'ఎస్' అనిపించుకోవాలనే కోరికగా వుందా?

*ఎందుకుండదూ.. ఎప్పటికీ చిన్నవాళ్ళుగా వుంటేనే బెటరు..మనతో ఎవరూ పోటీకి రారు..!*

మన క్రికెట్ టీమ్ కప్పు పట్టుకొచ్చేనా?

*కప్పు రాకపోతే కప్పులో తుఫాన్‌ని పట్టుకొస్తుంది..!*

ఆలీబాబా 35 వేల కోట్లు ఇన్‌కమ్ టాక్స్ తెరపై చూడండి..మీరేమంటారు..?

*గుర్రాల వ్యాపారం చేస్తే ఎవరినైనా గాడిదల్ని చెయ్యొచ్చు అని!*

రామాయణంలో పిడకలవేట అంటే ఏమిటి?

*మేడసాని అవధానం లో అప్రస్తుత వేట..!*

**ఐశ్వర్యారాయ్ తనపెళ్ళికి పాతప్రియుడు సల్మాన్ ఖాన్‌ని పిలుస్తుందా?**

*పిలిస్తే ‘అభిషేకం‘ ‘ఐశ్వర్యం‘ చూసి అసూయపడతాడు..*

**సినిమా వజ్రోత్సవాలపై మీ అభిప్రాయం..**

*అంతా ‘చిత్ర‘మే.. ఎవరు లెజెండ్ ఐనా కావొచ్చు ..ఎవరు సెలబ్రిటీ ఐనా కావొచ్చు..*

**మన సినిమాలు అరవకంపు కొడుతున్నాయి..ఏమైనా బయటపడే మార్గం చెబుతారా?**

*అరవకుండా ఉండడమే మార్గం..*

**మిమ్మలని ఒకరోజు ముఖ్యమంత్రిని చేస్తే ఏమి చేస్తారు?**

*ఇంకెవరినీ ముఖ్యమంత్రి కాకుండా చేస్తాను.*

**సినిమా తారలు వయసడిగితే ఆ ఒక్కటి అడక్కు అంటారు ఎందుకని?**

*ఎందుకంటే ఆ ఒక్కటీ లేకపోతే జీరో అవుతారని..!*

**రిటైరైన రాజకీయనాయకులకి మండలి బెటరా కమండలం బెటరా?**

*కాషాయం వాళ్ళు, కమండలం వాళ్ళు కూడా ఇప్పుడు మండలికే ప్రయత్నిస్తున్నారు. కాబట్టి మండలికీ కమండలానికీ పెద్దతేడా ఏమీ వుండదింక..!*

**నయనతారని హీరోయిన్‌గా పెట్టి మిమ్మల్ని హీరోగా పెట్టి ఏ తలమాసిన వాడైనా సినిమా తీస్తానంటే నమ్ముతారా?**

*నమ్ముతాను.. ‘నయన‘ తారకు ‘తార‘నవడంకంటే ఇలలోనైనా, కలలోనైనా ఏముంటుంది..!?*

---

చిలిపి ప్రశ్నలకి హాస్యబ్రహ్మ, హాస్యావధాని శంకరనారాయణగారి నుంచీ కొంటె సమాధానాలు తెలుసుకోవాలని ఉందా!? ఇంకా ఆలశ్యమెందుకు.. మీ చిలిపి ప్రశ్నల్ని editor@koumudi.net కి వెంటనే పంపించండి..!!